మణికొండలో తమ్ముళ్లకు రాఖీలు కట్టిన అక్క


చంద్రారెడ్డికి రాఖీ కడుతున్న ఆయన సోదరి

అత్తాపూర్‌లో తమ్ముడు సాయియాదవ్‌కు రాఖీలు కడుతునున్న సోదరిమణులు

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు రాఖీలు కట్టిన ఫిల్మ్‌నగర్ బస్తీ మహిళలు

గాయత్రీమాత ప్రత్యేక పూజలు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 19: శ్రావణ మాస పూర్ణిమ సందర్భంగా సోమవారం శ్రవణ నక్షత్రంలో భాగ్యనగర్ విప్ర సంఘం ఆధ్వర్యంలో శుక్ల యజుర్వేదీయ బ్రాహ్మణులు కలిసి గాయత్రీ మాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటేదాన్‌లోని వేంకటేశ్వర ఆలయం ఆవరణలో ఉన్న పుష్కరిణి కుండ్‌లో వేద పండితులు మంత్రోచ్ఛారణాలతో స్నానం చేసి సంధ్యావందనం చేశారు. అనంతరం యజ్ఞోపవీత పూజలు చేసి ఒకరి కొకరు యజ్ఞోపవీతం దానం చేసి ఆశీర్వాదాలు పొందారు. గత 32 ఏండ్లుగా ఈ పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాకేశ్‌శర్మ, పండిత్ శశికాంత్‌శర్మ తెలిపారు. ఈ పూజల్లో పండిత్ పురుశోత్తమ శాస్త్రి, జగదీశ్ ప్రసాద్ శర్మ, నవల్ కిశోర్‌శర్మ, నమోనారాయణ శర్మ, ప్రేమ్‌కాంత్‌శర్మ, సురేశ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధానికి ప్రతీక 'రక్షాబంధన్'

మణికొండ,ఆగస్టు 19 : అన్నాచెళ్లు, అక్కతమ్ముల అను బంధానికి ప్రతీకగా రక్షా బంధన్ నిలుస్తుంది. సోమవారం రాజేంద్రనగర్ నియోకవర్గ పరిధిలో అన్నా చెల్లలు, అక్కాతమ్ముళ్లు, అన్నల చేతికి రాఖీ కట్టి సంబురాలను జరుపుకున్నారు. నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సేవకులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుంటూ నీకునేను రక్షా నాకు నీవు రక్షా దేశానికి మనమిద్దరం రక్షా అంటూ ప్రతిజ్ఞ చేశారు.

వెంగళరావునగర్ : మాజీ మంత్రి కేటీఆర్ చేతికి వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య రాఖీ కట్టి స్వీటు తినిపించారు.

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఫిల్మ్ నగర్ బస్తీ మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రి కేటీఆర్‌కు రాఖీ కడుతున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

ముస్లిం మహిళా నాయకురాలు హాజిరా సుల్తానా ఇంటికి మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి వెళ్లగా ఆయనకు రాఖీ కట్టింది.

మైలార్‌దేవ్‌పల్లి : మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నివాసంలో ప్రజాపిత బ్రహ్మకుమారి సోదరీమణులు ఎమ్మెల్యేకు రక్షా బంధన్ సందర్భంగా రాఖీలు కట్టారు. అలాగే మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డికి స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాఖీలు కట్టారు.

శంషాబాద్ రూరల్ : శంషాబాద్ పట్టణంలో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి మున్సిపల్ కార్మికులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు చైర్‌పర్సన్ సుష్మారెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా శంషాబాద్ మాజీ జడ్పీటీసీ తన్విరాజు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నివాసానికి చేరుకొని రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గొల్లపల్లిలో సీనియర్ నాయకుడు చంద్రారెడ్డికి ఆయన చెల్లెలు రాఖీ కట్టి అనుబంధాన్ని పంచుకున్నారు.

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు రాఖీ కడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి

జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిషన్ వైస్ చైర్మన్ పి.వి. రవిశేఖర్‌రెడ్డికి రాఖీలు కట్టిన వెంగళరావునగర్ డివిజన్ మహిళలు

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న మాజీ జడ్పీటీసీ తన్విరాజు

రాఖీ సందర్భంగా తోబుట్టువులు, కుటుంబ సభ్యులుతో రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ముంగి జైపాల్‌రెడ్డి

కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డికి రాఖీ కట్టిన సోదరి

సామూహిక జంధ్య ధారణ పూజలు

మార్కండేయనగర్‌లోని పద్మశాలి ట్రస్ట్ భవనంలో నిర్వహించిన సామూహిక జంధ్య ధారణ పూజల్లో పాల్గొన్న సభ్యులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 19 : శ్రావణ మాస పూర్ణిమను పురస్కరించుకోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భావన బుషి మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో సామూహిక జంధ్య ధారణ నిర్వహించారు. భక్త మార్కండేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి జంధ్యాలను అలంకరించారు. గాయత్రీ హోమంతో పాటు అన్న వితరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ పూజల్లో ఏర్వ సత్యరానాయణ, దొంత రాజు, కొంపల్లి జగదీశ్, సామల యాదయ్య, కొంకతి ఆంజనేయులు, రాజ్‌కుమార్, ఏర్వ కుమారస్వామి, దశపతి రాజు, లక్ష్మణ్, రాజు, వెంకటేశ్, చిరంజీవి, పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

నేత కార్మికుల ప్రోత్సాహానికే వస్త్ర ప్రదర్శన

ఖైరతాబాద్, ఆగస్టు 19 : నేత కార్మికులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో బంజారాహిల్స్ రోడ్ నం.1లోని లేబుల్స్ పాప్ ఆఫ్ స్పేస్‌లో ఏర్పాటు చేసిన డీసన్స్ పటోలా ఆర్ట్స్ ఎక్స్‌పో వస్త్ర ప్రదర్శనను సామాజిక వేత్త బీనా మెహతా సోమవారం ప్రారంభించారు. ఎక్స్‌పో నిర్వాహకుడు భవిన్ మక్వానా మాట్లాడుతూ.. నేత కార్మికులను ప్రోత్సహించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ప్రదర్శన ప్రధానమైన లక్ష్యమన్నారు. రాజ్‌కోట్, పటోల దుప్పట్టా, పటోలా శాలువాలు, సింగిల్ పటాన్ చీరలు, సింగిల్ పటోలా దుప్పట్లు సిల్స్ టిష్యూ పటోలా తదితర వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెల 27 వరకు ఈ ప్రదర్శన కొనాగుతుందని తెలిపారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న బీనామెహతా

సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలి

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

హిమాయత్‌నగర్, ఆగస్టు 19 : మహిళల రక్షణ కోసం కేంద్రం సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కాసోజు నాగజ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం నారాయణగూడలో విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కోల్‌కత్తాలో మహిళా డాక్టర్‌పై జరిగిన అఘాయిత్య సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేసిందన్నారు. ఆమె కుటుంబ సభ్యులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవడంతో పాటు నిందితుడికి ఉరే సరైన శిక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేశ్,అనిల్, శృతి, శరణ్య, శైలజ, అనిత, భార్గవ్, మహాలక్ష్మి, మాధవి, కీర్తి, శిరీష, పల్లవి, మౌనిక, రజిత, హారిక, ప్రియాంక, ధనలక్ష్మి పాల్గొన్నారు.

నిమ్స్‌లో.. నిరసన

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న వైద్య, నర్సింగ్ సిబ్బంది

ఖైరతాబాద్, ఆగస్టు 19 : కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అఘాయిత్యాన్ని నిరసిస్తూ నిమ్స్‌లో చేపట్టిన నిరసన ప్రదర్శన నాల్గవ రోజు కొనసాగింది. రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్, నిమ్స్ ఫ్యాకల్టీ అసోసియేషన్, పారామెడికల్, నర్సెస్ అసోసియేన్ల ఆధ్వర్యంలో పాత ఓపీ భవనం వద్ద వైద్యులు, నర్సింగ్, ఇతర సిబ్బంది నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పలువురు విధులను బహిష్కరించి నల్లబ్యాడ్జీలతో మృతిచెందిన వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, కఠినమైన చట్టాలు రూపొందించాలంటూ నినాదాలు చేశారు. కాగా, సీనియర్ ప్రొఫెసర్లు, పలు విభాగాధిపతుల మినహా సోమవారం ఓపీ సేవలు నామమాత్రంగా సాగాయి. ఎమర్జెన్సీలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యులందరూ అందుబాటులో ఉండి సేవలందించారు.

బస్తీ దవాఖాన నిర్మించాలని వినతి

జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయవాది సాయికుకుమార్

చిక్కడపల్లి,ఆగస్టు 19 : గాంధీనగర్ డివిజన్, శాంతి యువజన సంఘం బస్తీలో ఖాళీ గా ఉన్న 40 గజాల స్థలంలో బస్తీ దవాఖానను నిర్మించాలని సోమవారం బస్తీ వాసు లు జీహెచ్ ఎంసీ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్తీ సంఘం నాయకులు, న్యా యవాది ఈద సాయి, పెంటయ్య మాట్లాడుతూ.. ఖాళీ స్థలంలో జీహెచ్ ఎంసీ అధికారులు రోడ్డు వేయాలని చూస్తున్నారని, బస్తీ దవాఖాన నిర్మించడం ద్వారా తమ బస్తీతో పాటు చుట్టు ప్రక్కల బస్తీల ప్రజలందరికీ ఉపాయోగపడుతుందని తెలిపారు. కార్యక్ర మంలో బస్తీవాసులు పెంటయ్య, రాజు, వే ణుగోపాల్, శివకుమార్, గణేశ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డికి ప్రపంచశాంతి పురస్కారం

ప్రపంచ శాంతి సంఘం 75వ వార్షికోత్సవాల సందర్భంగా న్యూఢిల్లీ సుర్జీత్ భవన్‌లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన సభ జరిగింది. ప్రపంచశాంతి సంఘం అధ్యక్షుడు పల్లబ్ సేన్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు రామేశ్ చంద్రలు రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ కె.యాదవ్ రెడ్డికి పురస్కారం అందజేశారు. అదే విధంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిలకు అందజేశారు. ఈ సభలో సంఘం నేతలు కేవీఎల్ వినోద్ రెడ్డి, కాచం సత్యనారాయణ గుప్తా, ముద్గుల్, జస్పాల్ సింఘ్, డాక్టర్ శాంతి, డాక్టర్ జనార్ధన్, జీవనాదం, ఖగోన్, బిను తదితరలు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి,ఆగస్టు19

లో పవర్.. నో పవర్

- గంటల తరబడి విద్యుత్ అంతరాయం
- ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

కరెంట్ పోవడంతో మణికొండలో చీకట్లో వంట చేస్తున్న మహిళ

మణికొండ, ఆగస్టు 19 : కరెంటు పోతే వార్తల్లోకి ఎక్కేరోజులొచ్చాయా? అంటే అవునని ప్రజలు అంటున్నారు. నగర శివారు ప్రాంతంలో గతకొన్ని రోజులుగా విద్యుత్ కోతలు ఇష్టానుసారంగా కొనసాగుతుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నార్సింగి సబ్‌స్టేషన్ పరిధిలోని కోకాపేట, వట్టినాగులపల్లి, ఖానాపూర్ గ్రామాల్లో ఇష్టానుసారంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇన్నిరోజులు కరెంటు పోయిందనే మాటే లేకుండా ఉండేదని గత నెలరోజులుగా విద్యుత్ సరఫరాలో ఎప్పుడంటే అప్పుడు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే స్పందించడం లేదని వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన మహేందర్ తెలిపారు. కరెంటు పోవడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. చిన్నపాటి వర్షం కురిసినా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఘటనలు ఖానాపూర్, మేకన్‌గడ్డ, వట్టినాగులపల్లి, కోకాపేట గ్రామాల్లో తరుచుగా జరుగుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారుల అనుమతులతోనే ఎల్‌సీ తీసుకోవాలన్న నిబంధనలున్నా అవేమీ పట్టనట్లుగా కొంత మంది క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టానుసారంగా విద్యుత్ అంతరాయం కల్గిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయి కొంతమంది కాంట్రాక్టు ఉద్యోగులు ఇష్టానుసారంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఎక్కడపడితే అక్కడ స్థానికంగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎల్‌సీ ఇచ్చి స్తంభాలను ఎక్కి లైన్లను మార్చుతున్నారని ప్రజలు అంటున్నారు. ఇందుకు అవసరమైన మామూళ్లను వసూళ్లు చేస్తున్నారనే వాదనలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించాలని వినియోగదారులు కోరుతున్నారు.

సామాజిక సేవలో అగ్రస్థానంలో లయన్స్‌క్లబ్‌లు

కాప్రా, ఆగస్టు 19: సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్‌లు అగ్రభాగాన నిలుస్తాయని లయన్స్ డిస్ట్రిక్ట్ 320-సీ గవర్నర్ వెల్లేల కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం కాప్రా సాకేత్‌లోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన డిస్ట్రిక్ట్ 320-సీకు ఎన్నికైన నూతన జిల్లా కార్యవర్గం ఇన్‌స్టలేషన్ (ప్రమాణస్వీకారం) సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని లయన్స్ సంస్థల ద్వారా సేవలు చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నాని, లయన్స్ క్లబ్‌లు తమ సేవా కార్యక్రమాలను ముమ్ముందు మరింత సమర్థవంతంగా చేపడుతూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొనాలని అన్నారు. ఇన్‌స్టలేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అంతర్జాతీయ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, ఇన్‌స్టలేషన్ అధికారిగా సునీల్‌కుమార్, విశిష్టఅతిథులుగా దీపక్‌భట్టాచార్య, నరేందర్‌రెడ్డి, హెచ్.రాజిరెడ్డి, కే.హరీష్‌రెడ్డి,మల్టీపుల్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు, లయన్స్‌క్లబ్‌ల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 బీరువాలు, 30 కుట్టుమిషన్లు, అంధులకు దారి చూపే చేతికర్రలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కృష్ణారెడ్డి, కేబినెట్ సెక్రటరీ జి.శేఖర్‌రెడ్డి, క్యాబినెట్ ట్రెజరర్ రామారావు, వేయిమంది లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఇన్‌స్టలేషన్ కార్యక్రమంలో పాల్గొన్న డిస్ట్రిక్ట్ 320-సీ గవర్నర్ వెల్లేల కృష్ణ ప్రసాద్, సీనియర్ లయన్స్ ప్రతినిధులు

భవన నిర్మాణాలకు అనుమతి తీసుకోవాలి : డీసీ

ఫిర్యాదులను పరిశీలిస్తున్న డీసీ శ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, ఆగస్టు 19: భవన నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్‌లలో ప్రజావాణిలో సమస్యలపై స్థానికులు డీసీలకు అక్రమ నిర్మాణాలు, టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం, పార్కుల అభివృద్ధి, వీధి మార్కెట్లలో చెత్త తొలగింపు, స్ట్రీట్ లైట్లు, ఇంజినీరింగ్ సెక్షన్‌లపై ఫిర్యాదు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమంగా నిర్మించిన భనాలను సీజ్ చేశామన్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలపై చట్టపరమై చర్యలు తీసుకుంటామని, చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాకాకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాకాలంలో వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటామని, వరద ముంపు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీ రాజు, ఏఎంసీ నరసింహారెడ్డి, ఏసీపీ సాంబయ్య, ఈఈ శ్రీకాంతి, ఏఈ లక్ష్మి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో 35.2 మీ. మీటర్ల వర్షం పాతం

శంషాబాద్ రూరల్, ఆగస్టు 19 : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 35.2 మీ. మీటర్ల వర్షపాతం నమోదైన్నట్లు జీఎంఆర్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 13.10 నిమిషాల నుంచి 14.00 గంటల వరకు కురిసిన వర్షంలో కేవలం 10 నిమిషాలలో 17 మీ. మీటర్ల వర్షపాతం నమోదైన్నట్లు వివరించారు. వర్షం కారణంగా ఎయిర్‌పోర్టులోని టెర్మినల్‌లో ఒక ప్రదేశంలోకి నీరుచేరిందన్నారు. విషయం తెలుసుకున్న ఎయిర్‌పోర్టు అధికారులు వెంటనే టెర్మినల్ వద్దకు చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించారు. టెర్మినల్ పైకప్పులో నుంచి నీరు రాకుండా తగ్గిన చర్యలు తీసుకుంటామన్నారు. టెర్మినల్‌లోకి నీరు రాకుండా అవసరమైన ప్రాణాళికను తయారుచేస్తామని వివరించారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

అభివాదం చేస్తున్న సమితి నాయకులు

హిమాయత్‌నగర్, ఆగస్టు 19 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న చేపట్టనున్న భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపునిచ్చింది. సోమవారం హిమాయత్‌నగర్‌లోని పరివర్తన లా చాంబర్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ.. రేపు దేశంలోని దళిత సంఘాలన్నీ ర్యాలీలు నిర్వహించాలని, వర్గీకరణ అంతం దళితుల పంతం అన్న నినాదంతో ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వీఎల్ రాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జెఎన్. రావు, జాతీయ ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ భాస్కర్‌రావు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం, నాయకులు శ్రీకాంత్, అశోక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

10 లక్షల విలువైన సీసీ కెమెరాల అందజేత

పేట్ బషీరాబాద్ పోలీసులకు సీసీ కెమెరాలను అందజేస్తున్న దూలపల్లి ఐజెంట్ సంస్థ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్,ఆగస్టు 19 : నేరాలను నియంత్రించేందుకు పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే దిశగా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. దూలపల్లి ఐజెంట్ డ్రగ్ రీసెర్చ్ సొల్యూషన్ ప్రైవేట్ సంస్థ ప్రతినిధులు సుమారు రూ. 10 లక్షల విలువైన కమ్యూనిటీ సీసీ కెమెరాలను సోమవారం పేట్ బషీరాబాద్ పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, సీఐ విజయవర్ధన్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, సంస్థ నిర్వాహకులు రుద్రరాజ్ శ్రీనివాస్‌వర్మ, సౌమ్యరుద్రరాజ్ తదితరులు పాల్గొన్నారు.